# రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608




ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 25 | పేజీలు: 4 | వెల: రూ.3/- | బుధవారం 7 మే 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి


# అండగా ఉన్న అభిమానులకు ధన్యవాదములు

## సబితా ఇంద్రారెడ్డి



విజయ చిహ్నంతో మహేశ్వరం ఎమ్మెల్యే సబితా రెడ్డి

న్యాయ వ్యవస్థను నమ్మాను....
నాకు న్యాయం జరిగింది
కేసును బూచిగా చూపి.. ప్రచారం చేసిన
నాయకులకు ఈ తీర్పు చెంపపెట్టు
సబితమ్మ ఎప్పటికీ
ప్రజల మనిషే.... సబితా ఇంద్రారెడ్డి.



**రంగారెడ్డి: మే 6 (ప్రభాత ఉదయం)** అకారణంగా ఓఎంసీ కేసులో ఇరికించి కోర్టు మెట్లు ఎక్కించి .... గత 12 ఏళ్లుగా అవమానాలతో ఇబ్బంది పెట్టిన.... ప్రజల అండదండలతో ధైర్యంగా ముందుకు నడిచానని మాజీమంత్రి, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి భావోద్వేగంతో మాట్లాడారు. మంగళవారం ఓబులాపురం మైనింగ్ కేసులో సబితా ఇంద్రారెడ్డిని నాంపల్లి సిబిఐ కోర్టు తుది తీర్పులో నిర్దోషిగా ప్రకటించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... 12 ఏళ్లుగా అండగా నిలిచిన రంగారెడ్డి జిల్లా ప్రజలకు, ప్రత్యేకంగా మహేశ్వరం, రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఏ తప్పు చేయకుండా ఓబులాపురం మైనింగ్ కేసులో ఇరికించారని. అప్పటి ప్రభుత్వ హయాంలో భూగర్భ శాఖ మంత్రిగా ఉండటంతోనే ఈ కేసులో ఇరికించారని... నేడు నిర్దోషిగా ప్రకటించిన న్యాయవ్యవస్థకు న్యాయస్థానానికి ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల వచ్చినా ప్రతిసారి ప్రత్యర్థులు ఈ కేసును వాడుకొని అవమానించారని, త్వరలో జైలుకెళ్తుందని, ఊచలు లెక్క పట్టే సబితా రెడ్డి అవసరమా అని ప్రత్యార్థులు ఎంతలా గగ్గోలు పెట్టిన నియోజకవర్గ ప్రజలు అండగా నిలిచారని కంటతడి పెడుతూ మాట్లాడారు. కేసులు బూచిగా చూపి ప్రచారం చేసిన ప్రత్యార్థులకు ఈ తీర్పు చెంపపెట్టు లాంటిదని అన్నారు. న్యాయ వ్యవస్థ పై ఉన్న సంపూర్ణమైన విశ్వాసంతో ఆనాడే చెప్పాను నేను నిర్దోషినని నేడు రుజువైందని అన్నారు. ప్రజల మద్దతు సబితా రెడ్డికి ఉన్నన్ని రోజులు సబితా రెడ్డి ఆత్మస్థైర్యాన్ని ఎవరు దెబ్బ తీయలేరని ప్రత్యర్థులను, అవమానపరిచిన నాయకులను ఆమె హెచ్చరించారు. సబితా రెడ్డి రాజకీయాలకు ఓ బాధతో వచ్చిందని రాజకీయాలు కోరుకోని రాలేదని అన్నారు. నా భర్త ప్రజానాయకుడు, కుటుంబం కన్నా ప్రజలే ముఖ్యమని ప్రజల మధ్యలో ఉంటూ వారికి అండగా నిలిచిన స్వర్గీయ ఇంద్రారెడ్డి ఆశయాలను కొనసాగించాలని రాజకీయాల్లోకి వచ్చానని తెలిపారు. ప్రత్యేకంగా మలిదశలో తెలంగాణ కోసం ప్రత్యేక జెండా పట్టిన తొలి వ్యక్తి ఇంద్రారెడ్డి అని గుర్తు చేశారు. ఇంద్రారెడ్డి ఇచ్చిన ధైర్యంతో తుది శ్వాస వరకు ప్రజల కోసమే పనిచేస్తానని తెలిపారు.



మాజీ మంత్రి సబితా రెడ్డి



భర్త ఇంద్రారెడ్డి తో సబితా రెడ్డి





# 'ఆపరేషన్ సిందూర్'

## పాకిస్థాన్‌లోని ఉగ్రస్థావరాలపై భారత్ మెరుపుదాడులు

**న్యూఢిల్లీ, మే 6 (ప్రభాత ఉదయం):** పహల్గాం ఉగ్రదాడి తో భారత్, పాక్‌ల మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు చోటుచేసుకున్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. ఉగ్రదాడికి భారత్ ప్రతీకార చర్యలు చేపట్టింది. మంగళవారం అర్ధరాత్రి 1:44 గంటలకు 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్థాన్ )లోని ఉగ్రస్థావరాలపై భారత సైన్యం మెరుపు దాడులు చేపట్టింది. భారత ఆర్మీ, ఎయిర్ ఫోర్స్, నేవీ బలగాలు సంయుక్తంగా ఈ దాడిని నిర్వహించాయి. మిస్సైళ్లతో లక్ష్యాలపై విరుచుకుపడ్డాయి. పాక్ ఆక్రమిత కశ్మీర్‌తో పాటు పాకిస్థాన్‌లోని ఉగ్ర మౌలిక సదుపాయాలను ధ్వంసం చేశాయి. భారత్‌పై సీమాంతర ఉగ్రదాడులకు కుట్రపన్నినట్లు భావిస్తున్న మొత్తం తొమ్మిది స్థావరాలపై ఆర్మీ దాడులు చేపట్టింది. పూర్తి కచ్చితత్వంతో దాడులు చేసినట్లు పేర్కొంది. ఉద్రిక్త పరిస్థితులకు తావులేకుండా.. పాక్ సైనిక సదుపాయాలపై ఎక్కడా దాడులు చేపట్టలేదని భారత ప్రభుత్వం పేర్కొంది. దేశ వ్యాప్తంగా బుధవారం కేంద్ర ప్రభుత్వం మాక్ డ్రిల్స్ నిర్వహించనున్న వేళ ఈ దాడులు చేయడంతో సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఆపరేషన్ సిందూర్‌పై పలువురు కేంద్ర మంత్రులు, ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా స్పందిస్తున్నారు. 'ఆపరేషన్ సిందూర్' అనంతరం 'భారత్ మాతా కీ జై' పేరుతో పలువురు కేంద్ర మంత్రులు, ప్రముఖులు సోషల్ మీడియాలో పోస్టులు చేస్తున్నారు. పహల్గాం దాడికి బాధ్యులను జవాబుదారీగా ఉంచేందుకు కట్టుబడి ఉన్నామని భారత్ వెల్లడించింది. దాడులకు సంబంధించి పూర్తి వివరాలను త్వరలో వెల్లడిస్తామని రక్షణశాఖ ప్రకటించింది. భారత ప్రభుత్వం ప్రకటన అనంతరం

..మిగతా 2లో





## గాలి జనార్ధన్ రెడ్డికు

# ఏడేళ్ల జైలు

2

ఓబులాపురం మైనింగ్ కేసులో తుదితీర్పు
ఐదుగురిని దోషులుగా, ఇద్దరిని నిర్దోషులుగా ప్రకటించిన కోర్టు
మాజీమంత్రి సబితను నిర్దోషిగా ప్రకటించిన కోర్టు

## మెట్రో ఛార్జీల పెంపునకు రంగం సిద్ధం

### నష్టాల నుంచి అధిగమించేందుకు చర్యలు



**హైదరాబాద్, మే 6 (ప్రభాత ఉదయం):** మెట్రో రైలు ఛార్జీలను పెంచే అవకాశాలపై తాజాగా సంకేతాలు వెలువడ్డాయి. మెట్రో వర్గాల సమాచారం ప్రకారం, మే రెండో వారంలో సవరించిన టికెట్ రేట్లు అమల్లోకి వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం ఎల్ అండ్ టీ- గ్రూప్ ఛైర్మన్ అమెరికా పర్యటనలో ఉన్నారు. ఆయన భారత్‌కు చేరిన తర్వాతే ఛార్జీల పెంపుపై తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఎల్ అండ్ టీ హైదరాబాద్ మెట్రో సంస్థ ఈ టారిఫ్ సవరణలతో వార్షికంగా అదనంగా రూ.150 కోట్ల వరకు ఆదాయం పొందాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతోంది. ఛార్జీలు పెంచే అంశంపై ఇప్పటికే సంస్థ రాష్ట్ర ప్రభుత్వానికి లేఖల ద్వారా సమాచారం ఇచ్చింది. ప్రస్తుతం మెట్రోలో కనిష్ఠ టికెట్ ఛార్జీ రూ.10 కాగా, గరిష్ఠ ఛార్జీ రూ.60గా ఉంది. ఈ గరిష్ఠ ధరను రూ.75 వరకు పెంచే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇటీవలి నివేదికల ప్రకారం, మెట్రో రైలు సేవలతో పాటు ప్రకటనలు, షాపింగ్ మాల్స్ అద్దె లాంటి ఇతర మార్గాల ద్వారా మెట్రో సంస్థ ఏటా సుమారు రూ.1500 కోట్ల ఆదాయాన్ని నమోదు చేస్తోంది. అయితే మెట్రో నిర్వహణ, ఉద్యోగుల జీతాలు, బ్యాంకు రుణాల వడ్డీలు వంటి ఖర్చులతో కలిపి సంస్థకు వార్షికంగా సుమారు రూ.2000 కోట్ల వ్యయం జరుగుతోందని వర్గాలు తెలిపాయి.

# ఆర్టీసీ కార్మికుల సమ్మె వాయిదా

మంత్రి పొన్నం ప్రభాకర్‌తో ఆర్టీసీ జేఏసీ చర్చలు సఫలం

ఉద్యోగుల సమస్యలపై ముగ్గురు ఐఏఎస్ అధికారుల కమిటీ ఏర్పాటు



**హైదరాబాద్, మే 6 (ప్రభాత ఉదయం):** ఆర్టీసీ కార్మికులు తలపెట్టిన సమ్మె వాయిదా పడింది. మంత్రి పొన్నం ప్రభాకర్‌తో ఆర్టీసీ జేఏసీ చర్చలు సఫలం అవ్వడంతో సమ్మె వాయిదా పడింది. ఉద్యోగుల సమస్యలపై ముగ్గురు ఐఏఎస్ అధికారుల కమిటీని ఏర్పాటు చేశారు. నవీన్ మిత్తల్, లోకేష్ కుమార్, కృష్ణభాస్కర్‌తో కమిటీ ఏర్పాటు చేస్తూ జీవో విడుదల చేశారు. ఉద్యోగ సంఘాలతో చర్చించి సమస్యల పరిష్కారం సూచించనుంది. వారం రోజుల్లో నివేదిక ఇవ్వాలని కమిటీని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది.

మళ్లీ సమ్మెకు దిగుతాం : సమ్మె కొంతకాలం వాయిదా వేయాలని నిర్ణయించామని ఆర్టీసీ జేఏసీ ప్రకటించింది. ప్రస్తుత పరిస్థితుల్లో ఆర్టీసీ సమ్మెను వాయిదా వేస్తున్నామని, సమస్యలు పరిష్కరించకపోతే మళ్లీ సమ్మెకు దిగుతామని వెల్లడించింది. ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరామని, ప్రైవేటు విద్యుత్ బస్సుల గురించి ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని, ప్రభుత్వమే విద్యుత్ బస్సులు కొని ఆర్టీసీకి ఇచ్చేలా చర్యలు చేపడతామని అన్నారు. కారుణ్య నియామకాలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని, సింగరేణి మాదిరిగా రెగ్యులర్ ప్రాతిపదికన కారుణ్య నియామకాలు చేపట్టాలని చెప్పామని, విశ్రాంత ఉద్యోగుల బకాయిలపై సానుకూలంగా స్పందించారని తెలిపారు. వేతన సవరణ గురించి సానుకూలంగా స్పందించారని, ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనంపై సుదీర్ఘంగా చర్చించామని అన్నారు.

"సమ్మె కొంతకాలం వాయిదా వేయాలని నిర్ణయించాం. ప్రస్తుత పరిస్థితుల్లో ఆర్టీసీ సమ్మెను వాయిదా వేస్తున్నాం. సమస్యలు పరిష్కరించకపోతే మళ్లీ సమ్మెకు దిగుతాం. ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరాం. ప్రైవేటు విద్యుత్ బస్సుల గురించి ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. ప్రభుత్వమే విద్యుత్ బస్సులు కొని ఆర్టీసీకి ఇచ్చేలా చర్యలు చేపడతామన్నారు. వేతన సవరణ గురించి సానుకూలంగా స్పందించారు. ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనంపై సుదీర్ఘంగా చర్చించాం."– ఆర్టీసీ జేఏసీ



## మార్కెట్ సబ్ యార్డ్ కోసం
# భూమి కేటాయించాలనీ వినతి

**కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన వర్ధన్నపేట ఏఎంసీ చైర్మన్**

వరంగల్ మే 6,(ప్రభాత ఉదయం బ్యూరో): వరంగల్ జిల్లా వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ పరధిలోని ఐనవోలు మండలములో రైతుల సౌకర్యార్ధము మార్కెట్ సబ్ యార్డు ఏర్పాటు కోసం 6 ఏకరముల ప్రభుత్వ భూమి కేటాయించగలరని వర్ధన్నపేట మార్కెట్ కమిటీ చైర్మెన్ నరుకుడు వెంకటయ్య హన్మకొండ కలెక్టర్ ప్రావీణ్య కు వినతి పత్రం అందజేశారు. గతములో ఐనవోలు తహసీల్దార్ 5 ఏకరముల భూమిని గుర్తించడం జరిగినది. అట్టి భూమి మార్కెట్ సబ్ యార్డుకు కేటాయించబడలేదనీ, అందుకు గాను ఐనవోల్ గ్రామపంచాయతీ పాలక వర్గం వారు గ్రామ రెవిన్యూ పరిదిలో ఆరు ఏకరముల ప్రభుత్వ భూమినీ గుర్తించి తీర్మానం చేసి అప్పటి కలెక్టర్ కు దరఖాస్తులు చేయడం జరిగింది. అయితే వర్ధన్నపేట ఎంఎల్ఏ కేఆర్ నాగరాజు స్థల పరిశిలిన చేసి హన్మకొండ కలెక్టర్ కు ఎంఎల్ఏ నాగరాజు ల్యాండ్ ఉంది అని, సాంక్షన్ ఇవ్వండని రిక్వెస్ట్ లెటర్ ఇవ్వడం జరిగింది. భూమి కేటాయిస్తే సబ్ యార్డు నిర్మాణం, అందులో గోదాము , కవర్ షెడ్డు నిర్మాణాలు చేపట్టవచ్చునని ,యార్డు ఏర్పాటు చేస్తే ఐనవోలు మండల రైతులకు ఎంతో మేలు జరుగుతోందని కలెక్టర్ ను ఎఎంసి చైర్మన్ నరుకుడు వెంకటయ్య కోరడము జరిగినది. కలెక్టర్ ను కలిసిన వారిలో బ్లాక్ అధ్యక్షుడు అబిడి రాజిరెడ్డి,వర్ధన్నపేట మండల అధ్యక్షుడు ఎద్దు సత్యం, జిల్లా కాంగ్రెస్ నాయకులు పోషాల వెంకన్న గౌడ పాల్గొన్నారు.




## ఆశ వర్కర్ల పట్ల కేంద్ర ప్రభుత్వం
# నిర్లక్ష్య వైఖరి విడాలి

**ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి భాగ్య**

కొత్తకోట, మే6(ప్రభాత ఉదయం) ఆశ వర్కర్ల పట్ల కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వైఖరిని విడాలని ఆశ వర్కర్ యూనియన్ జిల్లా కోశాధికారి జె భాగ్య ఆరోపించారు. మంగళవారం కొత్త కోట మున్సిపల్ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ ఆసియా బేగం కు ఈ నెల 20 న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో పాల్గొంటామని సమ్మె నోటీసు ఇవ్వడం జరిగిందని చెప్పారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా ఆశ వర్కర్లు 20 సంవత్సరాల నుండి పేద ప్రజలకు సేవలు అందిస్తున్నామని కానీ కేంద్ర ప్రభుత్వం షరతులతో కూడిన పారితోషకాలు 60 శాతం చెల్లిస్తున్నారని వీటి వల్ల చాలీచాలని జీతాలతో కుటుంబ పోషణ భారమైందని అన్నారు. నాలుగు లేబర్ కోడ్లను రద్దుచేసి 29 కార్మిక చుట్టాలను తిరిగి అమలు చేయాలని ఆమె కోరారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు 18,000 వేతనము ఇస్తామని మేనిఫెస్టోలో పొందుపరిచిన నేటికి అమలు చేయడం లేదని ఆమె ఆరోపించారు. ఆశలకు కనీస వేతనము నిర్ణయము చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో అధ్యక్షురాలు మంజుల, స్వాతి,గీతా,వరలక్ష్మి,పుష్ప, బుచ్చమ్మ,చంద్రకళ,లక్ష్మి,కాంచన, రేణుక,శ్వేత,పాలెం మంజుల,ఇందిర, చిట్టెమ్మ, సంతోష,తదితరులు పాల్గొన్నారు.



## 11 మంది లబ్ధిదారులకు
# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు

కొత్తకోట , మే 6(ప్రభాత ఉదయం)కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కొత్తకోట మున్సిపాలిటీకి చెందిన 11 మంది సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు, ముఖ్యమంత్రి సహాయ నిధి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను, లబ్ధిదారులకు మదనాపురం మార్కెట్ చైర్మన్ పల్లెపాగ ప్రశాంత్ అందజేశారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ మాట్లాడుతూ నిరుపేద పేద మధ్యతరగతి కుటుంబాలకు కాంగ్రెస్ సర్కార్ వివిధ రూపాల్లో సహాయం అందిస్తుందని, ఆస్పత్రిలో చికిత్స చేయించుకున్న నిరుపేదలకు సహాయంగా సీఎం రిలీఫ్ ఫండ్ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తకొట టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి అరుణ శ్రీనివాస్ , జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పాపయ్య గారి కృష్ణారెడ్డి , జిల్లా రైతు నాయకులు వేముల శ్రీనివాస్ రెడ్డి , జనరల్ సెక్రెటరీ ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి , మాజీ కోఆప్షన్ సభ్యులు జేయం. మిషేక్ , పి రవీందర్ రెడ్డి , దేవస్థానం డైరెక్టర్ బాదం వెంకటేష్ , సీనియర్ నాయకులు ముజీబ్, యాదయ్య సాగర్ మైనార్టీ నాయకులు తయబ్, ముస్తఫా, ఇజాజ్ అల్లి, మతిన్, నాజీర్, 2వ వార్డ్ ఇంచార్జ్ ముంత బాలరాజు యాదవ్ పదో వార్డు శ్యామ్, అంజన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు,

## షాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల
# పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక





షాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 1989 బి 90 లో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు



ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

**1989 -90లో కలసి 10వ తరగతి చదువుకున్న మిత్రులు**

**మంగళవారం షాద్ నగర్ ఖో ఖో గార్డెన్ లో వేడుకగా**

**పూర్వ విద్యార్థుల సమ్మేళనం**

షాద్ నగర్, మే 6 (ప్రభాత ఉదయం): 35 సంవత్సరాల కు పూర్వం షాబాద్ జిల్లా పరిషత్ హై స్కూల్ లో కలిసి చదువుకున్న సుమారు 80 మంది స్నేహితులు మంగళవారం షాద్ నగర్ లోని ఖో ఖో గార్డెన్ లో సమావేశమై తమ అనుభూతులను పంచుకున్నారు. తమకు పదవ తరగతిలో విద్యాబోధన చెప్పిన గురువులను సన్మానించుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకొని ప్రస్తుతం తాము ఏ ఏ రంగాలలో స్థిరపడ్డామో చెప్పుకున్నారు. సంతోషంగా ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమ నిర్వాహకులు, ఆరె మల్లేష్, పామెన ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్ గుప్తా ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. గురువులు యాదగిరి చారి, పురుషోత్తం, నర్సింహా రావు, వీరాస్వామి, ఆడివప్ప లు పాల్గొన్నారు.

# గాలి జనార్ధన్ రెడ్డికు ఏడేళ్ల జైలు

హైదరాబాద్, మే 6 (ప్రభాత ఉదయం): ఓబుళాపురం మైనింగ్ కేసులో నాంపల్లి సీబీఐ కోర్టు తుది తీర్పు వెలువరించింది. 15 ఏళ్ల పాటు సుదీర్ఘ విచారణ అనంతరం ఈ కేసులో మొత్తం ఐదుగురిని దోషులుగా, ఇద్దరిని నిర్దోషులుగా ప్రకటించింది. ఈ కేసులో ప్రధాన నిందితులైన గాలి జనార్దన్ రెడ్డి, బీవీ శ్రీనివాసరెడ్డి, మెఫజ్ అలీఖాన్, గనులశాఖ అప్పటి డైరెక్టర్ వీడీ రాజగోపాల్‌ను దోషులుగా నిర్ధారిస్తూ శిక్షలు ఖరారు చేసింది. గాలి జనార్దన్‌రెడ్డి సహా నలుగురికి ఏడేళ్ల పాటు జైలు శిక్ష ఖరారు చేసింది. అలాగే, దోషులకు రూ.10వేలు చొప్పున జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది. ఓబుళాపురం మైనింగ్ కంపెనీకు రూ.2 లక్షలు జరిమానా విధించింది. ఈ కేసులో అప్పటి గనులశాఖ మంత్రిగా ఉన్న సబితా ఇంద్రారెడ్డికి ఉపశమనం లభించింది. ఆమెతో పాటు అప్పటి పరిశ్రమల శాఖ కార్యదర్శి కృపానందంను సీబీఐ కోర్టు నిర్దోషులుగా ప్రకటించింది.ఈ కేసులో వీడీ రాజగోపాల్‌కు అదనంగా మరో నాలుగేళ్లు జైలు శిక్ష విధించింది. భూగర్భ గనుల శాఖ డైరెక్టర్‌గా ఉన్నందున అవినీతి నిరోధక చట్టం కింద ఆయనకు అదనపు శిక్షను ఖరారు చేసింది. ప్రభుత్వ అధికారిగా ఉంటూ అక్రమాలకు పాల్పడినందున మొత్తంగా 11 ఏళ్ల పాటు అతడికి జైలు శిక్ష పడింది. ఈ కేసులో ఏ2గా ఉన్న కర్ణాటక మాజీ మంత్రి గాలి జనార్దన్ రెడ్డికి ఏడేళ్ల జైలు శిక్ష విధించింది. గాలి జనార్దన్ రెడ్డితో సహా నలుగురికి ఏడేళ్ల జైలు శిక్ష విధించింది. ప్రస్తుతం గాలి జనార్దన్ రెడ్డి కర్ణాటకలోని గంగావతి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఓబులాపురం మైనింగ్ కేసులో ఆయనకు ఏడేళ్ల జైలు శిక్ష ఖరారు కావడంతో ఆయనపై అనర్హత వేటు పడే అవకాశం ఉంది. 'కల్యాణ రాజ్య ప్రగతి పక్ష' అనే పొలిటికల్ పార్టీని స్థాపించి 2023 కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో గాలి జనార్దన్ రెడ్డి గంగావతి నుంచి పోటీ చేసి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత మళ్లీ బీజేపీలో చేరిపోయారు. అయితే.. సీబీఐ కోర్టు వెలువరించిన తీర్పును ఉన్నత న్యాయస్థానాల్లో సవాల్ చేసే అవకాశం కూడా ఉంది. ఇకపోతే ఓఎంసీ కేసులో గాలి జనార్దన్ రెడ్డి ఇప్పటికే కొంత కాలం జైలు జీవితం గడిపిన సంగతి తెలిసిందే. ఓబులాపురం మైనింగ్ కేసులో విచారణ దాదాపు 13 ఏళ్లకు పైగానే సాగింది. 3,,400 డాక్యుమెంట్లను పరిశీలించి, 219 మంది సాక్ష్యులను విచారించి.. కర్ణాటక ఫారెస్ట్ ల్యాండ్స్‌లో గాలి బ్రదర్స్ మైనింగ్ తవ్వకాల వల్ల 884.13 కోట్ల రూపాయలను రాష్ట్రం నష్టపోయిందనే ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి సీబీఐ కోర్టు తుది తీర్పు వెల్లడించడం గమనార్హం. 2007 జూన్ 18న ఓఎంసీకి లీజులు కేటాయిస్తూ అప్పటి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఉద్దేశపూర్వకంగానే 'క్యాప్టివ్' అనే పదాన్ని తొలగించారని, తద్వారా అక్రమాలు జరిగాయన్న ఆరోపణలపై 2009లో డిసెంబర్ 7న తొలిసారి సీబీఐ కేసు నమోదు చేసింది. ఆ తర్వాత తెలంగాణ హైకోర్టులో స్టే రావడం, మళ్లీ డివిజన్ బెంచ్ స్టే ఎత్తివేయడం.. ఇలా పలు రకాల పిటిషన్లు వేయడంతో దాదాపు 15 ఏళ్ల పాటు విచారణ కొనసాగింది. ఐదేళ్లు దర్యాప్తునకే సమయం పట్టింది. 2009 నుంచి 2014 వరకు సీబీఐ నాలుగు ఛార్జిషీట్‌లను దాఖలు చేసింది. ఓఎంసీ వ్యవహారంలో 2011లో ఛార్జిషీట్‌ను తొలిసారి వేయగా.. 2014లో తుది ఛార్జిషీట్ తర్వాత సుదీర్ఘంగా విచారణ జరిగింది. 219 మంది సాక్షులను విచారించింది. ప్రత్యక్షంగా, పరోక్షంగా పలు సాక్ష్యాలు, ఆధారాలను సీబీఐ సేకరించింది. అనంతపురంలోని ఓబుళాపురంలో గనుల కేటాయింపు, తవ్వకాలకు సంబంధించి అత్యాధునిక పరికరాలతో సీబీఐ ఆధారాలు సేకరించింది. అక్రమంగా తవ్వకాలు, రవాణా, ఎగుమతులు, విక్రయాల్లో పెద్ద ఎత్తున అవకతవకలు జరిగినట్లు– సీబీఐ గుర్తించింది. ఏపీ, కర్ణాటక సరిహద్దుల్లో పెద్ద ఎత్తున తవ్వకాలు చేపట్టినట్లు అధికారులు గుర్తించారు. దీనిపై పూర్తి ఆధారాలు, సాక్ష్యాల సేకరణతో 2014లో తుది ఛార్జిషీట్ దాఖలైంది. విదేశాలకు అక్రమంగా దాదాపు 60 లక్షల మెట్రిక్ టన్నుల ఇనుప ఖనిజాన్ని ఎగుమతి చేశారని, అక్రమ బినామీ లావాదేవీలు జరిగినట్లు– గుర్తించామని సీబీఐ ఛార్జిషీట్‌లో పేర్కొంది. ఈ కేసు విచారణలో మొత్తంగా 3337 డాక్యుమెంట్లను పరిశీలించారు. ప్రభుత్వం కేటాయించిన 68 హెక్టార్లలో కాకుండా పెద్ద ఎత్తున మైనింగ్ చేపట్టినట్లు సీబీఐ గుర్తించింది. ఈ కేసులో విచారణ దశలోనే ఏ5 లింగారెడ్డి మృతి చెందగా.. ఏ6 శ్రీలక్ష్మిని 2022లో ఈ కేసు నుంచి తెలంగాణ హైకోర్టు డిశ్చార్జి చేసింది. మొత్తంగా ఈ కేసునుంచి మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డికి ఊరట దక్కడంతో ఆమె ఆనందం వ్యక్తం చేశారు.

# పన్నెండున్నరేళ్ల క్రితం కన్నీళ్లతో కోర్టు మెట్లెక్కా

**ఇప్పుడు న్యాయం నన్ను నిర్దోషిగా నిలిపింది.. ఓబులాపురం కేసులో నిర్దోషిత్వంపై సబిత**

హైదరాబాద్, మే 6 (ప్రభాత ఉదయం): ఓబుళాపురం మైనింగ్ కేసులో తనను సీబీఐ కోర్టు నిర్దోషిగా ప్రకటించడంపై మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. తనను నిర్దోషిగా ప్రకటించిన న్యాయ వ్యవస్థకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఈ కేసు విషయంలో పన్నెండున్నరేళ్ల క్రితం కన్నీళ్లతో కోర్టు మెట్లు ఎక్కానని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేసుకున్నారు. ఎన్ని అపవాదులు వచ్చినా తన నియోజకవర్గ ప్రజలు మాత్రం తనకు అండగా నిలిచారన్నారు. ఈ తీర్పు అనంతరం ఆమె కోర్టు వద్ద మీడియాతో మాట్లాడుతూ.. ఏ తప్పూ చేయకపోయినా ఈ కేసులో నన్ను చేర్చడంపై బాధ పడ్డాను. న్యాయ వ్యవస్థ ద్వారా తనకు న్యాయం జరుగుతుందని నమ్మాను. ఈరోజు అదే జరిగింది. కానీ, ఇన్నేళ్లుగా నేను పడిన అవమానాలు, ప్రతిపక్షంలో ఉన్నవారు నన్ను అవినీతిపరురాలినని, జైలుకు పోతానని మాటలు అంటుంటే ఎంతో బాధపడ్డాను. అలా ప్రచారం చేసినా నా జిల్లా ప్రజలు, నియోజకవర్గం ప్రజలు నాపై సంపూర్ణంగా విశ్వాసం ఉంచారు. ఎవరెన్ని మాట్లాడినా నమ్మకుండా నన్ను గెలిపిస్తూ వచ్చారు. ఇన్నేళ్లుగా నాతో పాటు ఉండి ధైర్యం చెప్పిన అందరికీ కృతజ్ఞతలని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం రేపిన ఓబులాపురం మైనింగ్ కేసులో నాంపల్లి సీబీఐ కోర్టు మంగళవారం సంచలన తీర్పు వెలువరించింది. ఈ కేసులో ఏ2గా ఉన్న కర్ణాటక మాజీ మంత్రి గాలి జనార్దన్ రెడ్డికి ఏడేళ్ల జైలు శిక్ష విధించింది. అతడితో పాటు– మరో నలుగురికి ఏడేళ్ల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించింది. మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి నాంపల్లి కోర్టు క్లీన్ చిట్ ఇచ్చింది.

## కాంగ్రెస్ కార్యకర్తల ఆధ్వర్యంలో
# జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ విధానం కార్యక్రమం

వరంగల్ మే 6,(ప్రభాత ఉదయం బ్యూరో): వరంగల్ కొత్తవాడ ఇందిరమ్మ విగ్రహం దగ్గర 23 వ డివిజన్ లో మంత్రి కొండా సురేఖ– మురళీధర్ రావు ఆదేశాను సారం కాంగ్రెస్ కార్యకర్తల ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికిముఖ్య అతిథిగా కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గోపాల నవీన్ రాజ్, టీపీసీసీ చేనేత విభాగం రాష్ట వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్ప వెంకటేశ్వర్లు, టీపీసీసీ కార్యదర్శులు కొత్తపల్లి శ్రీనివాస్, మీసాల ప్రకాష్, మడిపెల్లి కృష్ణ, కత్తెరశాల వేణు, దామెర రాజ్ కమల్ 2 వ డివిజన్ అధ్యక్షులు ముఖ్య అతిథులుగా పాల్గొని ఇందిరమ్మ విగ్రహానికి పూల మాలవేసి ర్యాలీ కార్యక్రమాన్ని ప్రారంభించారు .80 ఫీట్ల రోడ్, మాస్టర్ తుమ్మల కుంట జెండా గద్దె, ఆటోనగర్ రోడ్, మీదుగా సాగుతూ గోపాల స్వామి గుడి, ఎంజీఎం రోడ్, మట్టెవాడ, మీదుగా పాపయ్య పేట చమన్ దగ్గరకు కు చేరి కార్యకర్తల ప్రమాణాలతో కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా చిప్ప వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నిండు పార్లమెంట్ లో రాజ్యాంగాన్ని రాజ్యాంగం రాసిన అంబేద్కర్ ని అవమాన పరిచిన హెూంమంత్రి అమిత్ షా బీజేపీ నాయకులను హెచ్చరించడం జరిగింది. 130 కోట్ల భారత ప్రజల హక్కుల పరిరక్షణ, ప్రాథమిక హక్కులు, చట్టాలు బడుగు బలహీన వర్గాల ఆకాంక్షలకు నెలవు ఐన రాజ్యాంగాన్ని మార్చాలని చూసి రాజ్యాంగాన్ని అవమాన పరిచిన ఈ నాయకులు 400 ఎంపీ సీట్లు వస్తే రాజ్యాంగాన్ని మార్చి అణగారిన వర్గాలకు అన్యాయం




చెయ్యాలని చూస్తే ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టారు . రాబోవు రోజుల్లో బీజేపీ కనుమరుగు కావడం కాయం అని అన్నారు. బాపూని అవమాన పరిచినా, రాజ్యాంగం జోలికి వచ్చినా బీజేపీ నాయకులను తన్ని తరిమి కొట్టాలని ప్రజలకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ దామెర సర్వేష్, కొక్కుల సతీష్, మండల శంకర్, అంజద్, ఆవుల శ్రీను, దేవసాని విజయ్, బొల్లు సతీష్, నంబి మురళి, దేవర రాము, మామిడాల నరేష్, హైదర్, ఈగ శ్రీధర్, అడిగొప్పుల సంపత్, పంతగాని శ్రీనివాస్, కొలిపాక మదనయ్య, కూరపాటి సంపత్, బాసాని కరుణాకర్ నేత, రజిని, కవిత,మమత, రెహానా, తో పాటుగా చేనేత కార్మికులు 200 మంది పాల్గొన్నారు.



## మోతీలాల్ నెహ్రూచిత్రపటానికి పులామాల వేసి నివాళులు అర్పించిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య

వరంగల్ (ప్రభాత ఉదయం బ్యూరో): భారత జాతీయ కాంగ్రెస్ స్వతంత్ర పూర్వజాతీయ అధ్యక్షుడు, ప్రఖ్యాత లాయర్, భారత ప్రథమ ప్రధాని డాక్టర్ జవహర్ లాల్ నెహ్రూ తండ్రి, మోతిలాల్ నెహ్రూ జయంతిని ఢిల్లీలోని పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో నిర్వహించారు. లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా తో పాటు కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ,మోతీలాల్ నెహ్రూ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ఇతర ఎంపీలు తదితరులు పాల్గొన్నారు.

# 'ఆపరేషన్ సిందూర్'

**మొదటి పేజీ తరువాయి...**

ఇండియన్ ఆర్మీ స్పందించింది. 'న్యాయం జరిగింది' అని ఎక్స్‌లో పోస్టు చేసింది. మెరుపు దాడులకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. అయితే దాడులు చేపట్టిన ప్రాంతాలకు సంబంధించిన వివరాలను భారత్ సైన్యం ఇంకా వెల్లడించలేదు. మరోవైపు భారత్‌లోని శ్రీనగర్, జమ్ము, అమృత్‌సర్, ధర్మశాల, లేహ్ విమానాశ్రయాలను భారత్ మూసివేసినట్లు సమాచారం. మెరుపు దాడులపై స్పందించిన పాక్ ప్రధాని మరోవైపు భారత్ దాడులను పాక్ సైన్యం ధ్రువీకరించింది. పాక్ డీజీ ఐఎస్‌పీఆర్ లెఫ్టినెంట్ జనరల్ అహ్మద్ షరీఫ్ చౌదరీ స్పందించారు. పాక్‌లోని కొట్లీ, మురిడ్కే, బహవల్పూర్, ముజఫరాబాద్ ప్రాంతాల్లో ఈ దాడులు జరిగినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ముగ్గురు చనిపోయారని, 12 మందికి గాయాలైనట్టు పాక్ ఆర్మీ పేర్కొంది. సమయం చూసుకొని బదులుగా స్పందిస్తామని పేర్కొన్నారు. భారత్ తాత్కాలిక ఆనందాన్ని శాశ్వత దుఃఖంతో భర్తీ చేస్తామని అన్నారు. ఇండియన్ ఆర్మీ మెరుపు దాడులపై పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ స్పందించారు. "మోసపూరిత శత్రువు పాకిస్థాన్‌లోని 5 ప్రాంతాల్లో దాడులు జరిపింది. ఈ చర్యలకు పాకిస్థాన్ కచ్చితంగా బదులు తీర్చుకుంటుంది. ఈ సమయంలో పాక్ సైన్యం వెంట దేశమంతా నిలబడి ఉంది. శత్రువును ఎలా ఎదుర్కోవాలో పాకిస్థాన్, ఆర్మీకి తెలుసు. ప్రత్యర్థి దుష్ట ప్రణాళికలను ఎట్టి పరిస్థితుల్లోనూ నెరవేరనీయం" అని ఎక్స్‌లో పోస్టు చేశారు. ఈ దాడులను ఆయన యుద్ధ చర్యలను అని పేర్కొన్నారు. పాక్ ప్రధాని ప్రకటన తర్వాత.. సరిహద్దులోని పూంఛ్, రాజౌరి సెక్టార్లలో పాక్ సైన్యం కాల్పులు ప్రారంభించింది. దీంతో భారత్ సైతం కాల్పులు మొదలుపెట్టింది. ఎల్‌వోసీ వెంట ఇరు దేశాల సైనికుల కాల్పులతో ఉద్రిక్త వాతావారణం నెలకొంది. దాడులు జరిగిన ప్రాంతాల్లో మురిడ్కే టెర్రరిస్టు గ్రూప్ లష్కరే తొయిబాకు హెడ్ క్వార్టర్స్‌గా ఉంది. ఇక పంజాబ్ ప్రావిన్స్‌లోని బహవల్పూర్‌లో మసూద్ అజార్ నేతృత్వంలోని జైష్ –ఎ– మహ్మద్ స్థావరం ఉంది.

**భారత్ సైన్యం దాడులు జరిపిన ప్రాంతాలు ఇవే..**

అప్రమత్తమైన డిఫెన్స్ వ్యవస్థలు
భారత్ దాడులతో పాక్ అప్రమత్తమైంది. లాహోర్, సియాల్‌కోట్ ఎయిర్‌పోర్ట్‌లను 48 గంటల పాటు మూసివేసింది. భారత్ ప్రతీకార దాడుల చేపట్టిన అనంతరం భారత భద్రతా సలహాదారు అజిత్ దోభాల్ అమెరికా భద్రతా సలహాదారు మార్కో రూబియోతో మాట్లాడారు. దాడుల సమాచారాన్ని ఆయనకు వివరించారు. దాడుల అనంతరం భారత ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలు అప్రమత్తమయ్యాయి. పాక్ నుంచి ఎలాంటి ప్రతిస్పందన ఎదురైనా.. నిలువరించేందుకు సరిహద్దుల వెంట ఎయిర్‌డిఫెన్స్ వ్యవస్థలు మోహరించాయి. బుధవారం ఉదయం 10.30 గంటలకు పాక్ ప్రధాని షరీఫ్ జాతీయ భద్రతా కమిటీతో సమావేశం కానున్నారు.

# కడిగిన ముత్యం సబితమ్మ


సబితమ్మ


సబితమ్మ


సబితమ్మ


హర్షం వ్యక్తం చేస్తున్న బీ ఆర్ ఎస్ నాయకులు

### ప్రజల కోసమే ఆలోచన మచ్చలేని మహారాణి

బుద్వేల్, మే6(ప్రభాత ఉదయం) : ఓబులాపురం మైనింగ్ కేసులో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే గా ఉన్న పి.సబితా ఇంద్రారెడ్డికి నాంపల్లి సీబీఐ కోర్టు క్లీన్ చీట్ ఇవ్వడం సంతోషకరమని రాజేంద్రనగర్ డివిజన్ కార్పొరేటర్ పి.అర్చన జయప్రకాశ్ అన్నారు. నబితా ఇంద్రారెడ్డి రాజకీయాలలో మచ్చలేని నాయకురాలు అని గుర్తు చేశారు. ఆమె మొదటి నుంచి ప్రజల కోసం ఆలోచించే నాయకురాలు అన్నారు. పి.నబితా ఇంద్రారెడ్డి కుటుంబం నిరంతరం రంగారెడ్డి జిల్లా ప్రజల బాగోగుల కోసం ఆలోచిస్తారన్నారు.

### హర్షం వ్యక్తం చేసిన మైలార్ దేవుపల్లి డివిజన్ బీఆర్ఎస్ నాయకులు :

ఓఎంసీ కేసులో కడిగిన ముత్యంలా నిర్దోషిగా మాజీ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి రావడం సం తోషకరమని మైలారేవుపల్లి డివిజన్ డీఆర్ఎస్ అధ్యక్షుడు ఎస్ వెంకటేశ్ అన్నారు. మం గళవారం సాయంత్రం మైలార్ దేవుపల్లిలో బీఆర్ఎస్ నాయకులు బాబులొరెడ్డినగర్ లో సమావేశమై సబితమ్మ నిర్దోషిగా బయటపడటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. హర్షం వ్యక్తం చేసిన నాయకులలో అబ్దుల్ ముఖీద్ చందా , డి.రమేశ్ ముదిరాజ్, నోముల రాము యాదవ్, బండ రాజేశ్ యాదవ్, లక్ష్మీ రాజ్, సోమ శ్రీనివాస్ గుప్తా తదితరులు ఉన్నారు.

### చాలా ఆనందంగా ఉంది :

సబితమ్మ కు సీ బీ ఐ కోర్టు క్లీన్ చీట్ ఇవ్వడం సంతోషకరమని నాయకులు కొలన్ సుభాష్ రెడ్డి, వనం శ్రీరామ్ రెడ్డి, అక్కెమ్ రాఘవేందర్ యాదవ్, చెట్టిగారి నరేందర్, రావుల జంగయ్య, పొరెడ్డి ధర్మారెడ్డి లు అన్నారు.


హైదర్ గూడలో సమావేశమైన ప్రణవ భక్త సమాజం సభ్యులు

## ఈ నెల 23 నుంచి మూడు రోజుల పాటు ప్రణవభక్త సమాజం శతాబ్ది ఉత్సవాలు

బుద్వేల్, మే6(ప్రభాత ఉదయం) ఈ నెల 23, 24, 25వ తేదీలలో రాజేంద్రనగర్ సర్కిల్ హైదర్ గూడ లో ప్రణవ భక్త సమాజం శతాబ్ది ఉత్సవాలను నిర్వహించడానికి సమాజం సభ్యులు సన్నాహాలు చేస్తున్నారు. ఉత్సవాల ఏర్పాట్లకు సంబందించి మంగళవారం హైదర్ గూడ బస్తీలో సమాజం అధ్యక్షుడు మోంద్ర నర్సింహ్మా అధ్యక్షతన సమావేశమై నిర్ణయం తీసుకున్నారు. స్వాతంత్ర్యానికి పూర్వమే 1920లో హైదర్ గూడ బస్తీలో కొందరు పెద్దలు కలసి ప్రణవ భక్త సమాజం ను ఏర్పాటు చేశారు. సమాజం తరపున బస్తీలో మంచి పనులు చేయడం, ఎవరికైనా ఆపద వస్తే అదుకోవడం, భజన కార్యక్రమాలు చేపట్టడం చేస్తుండే వారు. ఆ విధానాన్ని నేటికి ప్రణవ భక్త సమాజం సభ్యులు కొనసాగిస్తు వస్తున్నారు. హిందు ధర్మం లో వచ్చే అన్ని రకాల పండుగలను హైదర్ గూడ బస్తీలో ప్రణవ భక్త సమాజం సభ్యులు ముందుం డి నిర్వహిస్తు వస్తున్నారు. అందులో మహా శివరాత్రి వేడుకలను పెద్ద ఎత్తున నిర్వహిస్తు ప్రజల మన్ననలను పొందుతున్నారు. భజనలు, పూజలు, బస్తీలో మంచి చెడ్డలకు ప్రణవ భక్త సమాజం సభ్యులు ముందుండి నడిపిస్తుంటారు. లోక కళ్యాణం కోసం. దేశ భద్రత కోసం నిత్యం హెూమాలు, వేద పండితులతో అధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహిస్తుంటారు.

### ఎవరైనా మరణిస్తే ఆ కుటుంబానికి బాసటగా నిలుస్తారు.

హైదర్ గూడ లో ఎవరైన మరణిస్తే ఆ కుటుంబానికి బాసటగా ప్రణవ భక్త సమాజం నిలుస్తుంది. భజనలు చేస్తు, గీతా పారాయణం చదువుతు సమాధి కార్యక్రమాలలో పాల్గొంటారు. ఆర్థికం గా ఎవరైన బలహీనంగా ఉంటే వారికి సహకారం అందజేయడంలో ప్రణవ భక్త సమాజం సభ్యులు ముందుంటారు.

### ప్రణవ భక్త సమాజం పాలకవర్గం ఇదే :

హైదర్ గూడ ప్రణవ భక్త సమాజానికి అధ్యక్షుడుగా మోంద్ర కొమురయ్య, ప్రధాన కార్యదర్శి గా పుస్తకాల అశోక్ లు ఉన్నారు. ఉపాధ్యక్షులుగా సనివెల్లి క్రిష్ణ, బర్ల మల్లారెడ్డి, సంయుక్త కార్యదర్శిగా కొండమీది హరినాథ్, కోశాధికారిగా స్తోత్ర భాష్యం హరినాథ్, ప్రచార కార్యదర్శిగా మోంద్ర ఐలయ్య, సహ ప్రచార కార్యదర్శిగా షాబాద విజయ్ కుమార్ , సలహాదారులుగా నారగూడెం మల్లారెడ్డి, మోంద్ర కొమురయ్య, మ్యాడం రామేశ్వర్ రావు. కొలన్ సుబాష్ రెడ్డి లు ఉన్నారు. వీరితో పాటు మరో 15 మంది కార్యవర్గ సభ్యులు ప్రణవ భక్త సమాజం లో ఉండి నిత్యం ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాలలో పాలు పంచుకుంటున్నారు.

ఈ నెల 23 నుంచి మూడు రోజుల పాటు శతాబ్ది వేడుకలు హైదర్రీడ ప్రణవ భక్త సమాజం ఆధ్వర్యంలో ఈ నెల 23 నుంచి మూడు రోజుల పాటు శతాబ్ది వేడుకలను నిర్వహించనున్నారు. మూడు రోజుల పాటు 12 గ్రామాల నుంచి భజన మం డళ్లను పిలిచి ప్రతి రోజు మూడు గ్రామాల వారికి అవకాశం కల్పించనున్నారు. ప్రతి రోజు స్వాములను పిలిపించి వారిచే ఆధ్యాత్మిక ప్రవచనాలను చెప్పించనున్నారు. గీతా పారాయణాలు, భగవద్గీత శ్లోకాలు, అన్నదానాలు నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నామని ప్రణవ భక్త సమాజం సభ్యులు తెలిపారు.

## మైలార్దేవుపల్లి డివిజన్-2 అధ్యక్షుడుగా సూరెడ్డి వినయ్ రెడ్డి



బుద్వేల్, మే 6 (ప్రభాత ఉదయం) : బీజేపీ మైలార్ దేవుపల్లి డివిజన్ – 2 అధ్యక్షుడుగా గగన్ పహాడ్ కు చెందిన సూరెడ్డి వినయ్ రెడ్డి నియమితులైనారు. మైలార్ దేవుపల్లి డివిజన్ పెద్దదిగా ఉండటంలో రెండు డివిజన్లుగా విభజించారు. బండ్లగూడ నుంచి మైలార్దేవుపల్లి, దుర్గానర్, ఆరాంఘర్ వరకు రోడ్డు అవతల ఉన్న ఉడం గడ్డ, మైలార్ దేవుపల్లి, ప్రగతి కాలనీ, బాబుల్ రెడ్డినగర్, మార్కండేయనగర్, బృందావన్ కాలనీ, వెంకటేశ్వర కాలనీ, సాయిబాబానగర్, ప్రేమావతి పేట్, బస్తీలను మైలారేవుపల్లి డివిజన్ – 1 గా..... వినాయకనగర్, లక్ష్మీగూడ, వాంబే కాలనీ, పద్మశాలిపురం, మధుబన్ కాలనీ, కాటేదాన్, అపోక్ కాలనీ, గగన్ పహాడ్ తదితర ప్రాం తాలను మైలారేవుపల్లి డివిజన్– 2 గా విభజించారు. ఇటీవల కాలం వరకు భారతీయ జనతా యువమోర్చా రాజేంద్రనగర్ నియోజకవర్గం కన్వీనర్ గా ఉన్న సూరెడ్డి వినయ్ రెడ్డి పనితీరును మెచ్చి ఆయనను మైలార్ దేవుపల్లి డివిజన్ –2 కు అధ్యక్షునిగా నియమించారు. ఈ సందర్భంగా సూరెడ్డి వినయ్ రెడ్డి మాట్లాడుతూ, ఏబీవీపీ లో రెండు సార్లు రాజేంద్రనగర్ నియోజకవర్గం కన్వీనర్ గా పనిచేశానన్నారు. బీజేవై ఎం లో కూడా రెండు పర్యాయాలు రాజేంద్రనగర్ నియోజకవరం కన్వీనర్ గా బాధ్యతలు నిర్వహించానన్నారు. తన పనితీరును మెచ్చి మైలార్దేవుపల్లి డివిజన్ –2 కు అధ్యక్షునిగా నియమించడం సంతోషకరమన్నారు. ఈ డివిజన్ లో దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రజలు నివసిస్తారని, కాటేదాన్ పారిశ్రామిక వాడ ప్రాం తం కూడా ఈ ప్రాంతంలోనే ఉ ందన్నారు. ఇక్కడి ప్రజలు అనేక సమస్యలతో ఉన్నారని, వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేవిధంగా చూస్తానన్నారు. తనకు అవకాశం కల్పించిన రంగారెడ్డి రూరల్ జిల్లా అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్, రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్, జిల్లా నాయకులు జోగి రవి, రాజేంద్రనగర్ నియోజకవర్గం కన్వీనర్ పి. మల్లేష్ యాదవ్, జిల్లా కార్యదర్శి ఎం.కొమురయ్య లకు ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. పార్టీ పటిష్టత కోసం కష్టపడి పనిచేస్తానన్నారు.

## రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ధైర్యంగా ప్రజల ముందుంచిన ముఖ్యమంత్రి అభినందనీయుడు

### రేవంత్ రెడ్డి మాటలలో ఆవేదనని వాస్తవ పరిస్థితిని ఉద్యోగ సంఘాలు, తెలంగాణ ప్రజలు గ్రహించాలి టీపీసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ సత్యం శ్రీరంగం




కూకట్‌పల్లి,మే 6 (ప్రభాత ఉదయం) తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవేదనని వాస్తవ పరిస్థితిని ఉద్యోగ సంఘాలు, తెలంగాణ ప్రజలు గ్రహించాలని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. మంగళవారం గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిదులు డా. సత్యం శ్రీరంగం, బెల్లయ్య నాయక్ (గిరిజన కార్పొరేషన్ చైర్మన్) హాజరయ్యారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ బిఆర్ఎస్ కొత్త కుట్రలు, అప్పుడు విద్యార్థులను రెచ్చగొట్టారు, తరువాత రైతులను రెచ్చగొట్టారు, పనిచేయకుండా ఐఏఎస్ లను రెచ్చగొట్టారు, కొత్తగా ఇప్పుడు ఆర్టీసీ కార్మికులను, ఉద్యోగ సంఘాలను రెచ్చగొట్టి ప్రభుత్వం మీద యుద్ధం ప్రకటించేలా పావులు కదుపుతున్నారు. ఒకవైపు ఆర్టీసీ స్ట్రైక్ చేయడానికి ప్రభుత్వానికి నోటీస్ లు ఇచ్చారు. అదే సమయంలో ఉద్యోగ సంఘాలు తాము స్ట్రైక్ కు వెళతాం అని ప్రభుత్వానికి అల్టిమేటం ఇచ్చారు. ఈరోజు వాళ్ళతో చర్చలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి ప్రస్తుతం ప్రభుత్యం ఆర్థిక సంక్షోభంలో ఉంది. వచ్చే ఆదాయం జీతాలకు పథకాలకు సరిపోవడం లేదు బయట అప్పు పుట్టడం లేదు. వాస్తవాలు లెక్కలు, ఆదాయం ముందు పెట్టి మీరే నిర్ణయించండి. నేను ఏ పథకం ఆపాలి..మీరే చెప్పండి..మీరు ఉద్యమం చేయాలి అనుకొంటే అది ప్రజలమీదనే అని తేల్చి చెప్పాడు. గతం లో కెసిఆర్ ప్రభుత్వంలో మాట్లాడే ధైర్యం ఎన్నడు ఉద్యోగసంఘాలు చేయలేదు.. కెసిఆర్ చెప్పిన ప్రతిదానికి తల ఊపడం తప్ప మరో ఆప్షన్ ఉండేది కాదు, జీతాలు 15 తారీకు ఇచ్చిన అడిగే ధైర్యం లేదు, ఒక విధంగా చెప్పాలి అంటే ఉద్యోగస్తుల ను కెసిఆర్ గౌరవంగా ఎన్నడు చూడలేదు, ఉద్యోగ సంఘాల నేతల తోకలు కత్తిరించి, వాళ్ళ జుట్టు గుప్పెట్లో పెట్టుకొన్నాడు. ఆర్టీసీ ఉద్యోగులు సమ్మెచేసి ఎంతో మంది కి నెలల తరబడి జీతాలు లేక మరణిస్తే కూడా కెసిఆర్ పట్టించుకోలేదు. ఆర్టీసీ మేఘ కృష్ణారెడ్డి కి కట్టపెట్టడానికి అన్ని ఏర్పాట్లు జరిగిపోయాయి. ఎల్రక్టిక్ బస్ ల కొనుగోళ్లు జరిగిపోయాయి. ఉద్యోగస్తులు బలవంతం చేసి వాలంటరీ రిటైర్మెంట్ కు బలవంతం చేశారు. ఉద్యోగస్తులకు ఎవరూ ఊహించని జీతాలు వస్తూనే ఉన్నాయి. కానీ ఇంకా అసంతృప్తి ఎందుకు..?ప్రభుత్వం ఉదాసీనం గా ఉండటమే తప్పా..?మీకు జీతాలు కష్టం గా ఉన్నా1వ తారీకు ఇవ్వడం ప్రభుత్వ తప్పా..?వాస్తవాలు తెలుసుకోకుండా మీ పోరాటం ఎవరి మీద చేస్తారు..?అసలు మీరు చేస్తున్న ఉద్యోగానికి మీరూ న్యాయం చేస్తున్నారేమో గుండె మీద చేయు వేసుకొని చెప్పండి అని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎలా ఉంటే ఏంటి? వచ్చే వాడు చూసుకుంటాడు? వచ్చే వాడు అనుభవిస్తాడు అని బాధ్యత లేకుండా వ్యవహరించి ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన కేసీఆర్ కంటే ప్రస్తుత పరిస్థితిని ప్రజలకు చెప్పి సహకరించమని కోరడం మంచి పరిణామం అని అన్నారు. మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ కార్మికులతో చర్చలు చేసినప్పుడు వాస్తవాలు బయట పడ్డాయి..గత ప్రభుత్వంలో సమ్మె చేస్తే ఎంతమంది ప్రాణాలు కోల్పోయారు, ఆ ప్రభుత్వం ఎన్ని బాధలు పెట్టింది అన్ని విషయాలు వాళ్ళ దృష్టి కి తేగా వాస్తవాలు తెలుసుకొని కేటీఆర్ డ్రామాలు అర్థం చేసుకొన్న కార్మికులు సమ్మె విరమించారు. రేవంత్ రెడ్డి ని దూషించిన తీరు..రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులను చివరికి, బావమర్ది..ఇయ్యంకుడు నీ కూడా వదల లేదు. పదేపదే దొంగ అని రేవంత్ రెడ్డి ని అనడం ద్వారా తాను సంతోష పడుతూ పిచ్చి జోక్స్ తో ప్రక్క వారిని నవ్విస్తూ తన స్థాయి దిగజార్చుకొని ఒక జోకర్ హావభావాలు లతో రేవంత్ రెడ్డి సీఎం పదవికి పనికిరాడు అని చెప్పే ప్రయత్నం చేశాడు. డిల్లీ కి 42 సార్లు వెళ్ళడం తోనే ఖజానా ఖాళీ అయ్యిందని చెప్పడం పెద్ద జోక్, కెసిఆర్ ఫాం హౌస్ లో పడుకొని పాలన చేస్తే పోలీస్ సచివాలయ సిబ్బంది ప్రతి రోజు ఫాం హౌజ్ కు వెళ్ళడం..కెసిఆర్ కోసం కిలోమీటర్ ల కొద్ది పోలీస్ సెక్యూరిటీ కి ఎన్ని వందల కోట్లు ఖర్చు చేశాడో కేటీఆర్ కు తెలియకపోవడం విచిత్రం. కెసిఆర్ పనికి మాలిన పాలనకు జనం చీకొడితే అధికారం దూరమవుతే ఇంకా సిగ్గులేకుండా మీడియా ముందు తప్పుడు లెక్కలు తప్పుడు మాటలతో రేవంత్ రెడ్డి వారిమీద బురద చల్లడం తో ప్రజలు చీదరించుకొన్నారు. కేటీఆర్ చేసిన తప్పుడు ఆరోపణల కు వెంటనే బుద్ధి చెప్పాలన్నారు.


అవగాహన ఒప్పంద పత్రాలు మార్చుకుంటున్న అదికారులు

## నార్మ్-ఇంపాక్ట్ హబ్‌ల మధ్య అవగాహన ఒప్పందం

బుద్వేల్, మే6(ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ లో గల నేషనల్ ఆకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్మెంట్ (నార్మ్) ఎ ఐడియా, నగరంలోని ఇంపాక్ట్ హబ్ మధ్య మంగళవారం అవగాహన ఒప్పందం కుదిరింది. ఈ అవగాహన ఒప్పందం ద్వారా వ్యవసాయ ఆవిష్కరణలను వేగవంతం చేయనున్నారు. వ్యవసాయ రంగంలో ప్రారంభ దశలో ఉన్న యువ వ్యవసాయ పారిశ్రామిక వేత్తలకు మద్దతు ఇవ్వడం కోసం పనిచేయనున్నాయి. వ్యవసాయ, పర్యావరణ వ్యవస్థలలో స్థిరమైన అభివృద్ధిని ప్రోత్సహించడంపై దృష్టి సారించే వ్యూహాత్మక భాగస్వామ్యం కోసం ఈ అవగాహన ఒప్పందం దోహదపడుతుందన్నారు. ఈ ఒప్పందంపై ఏ ఐడియా వైస్ ప్రెసిడెంట్, నార్మ్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ గోపాల్ లాల్, హైదరాబాద్ ఇంపాక్ట్ హబ్ సహ వ్యవస్థాపకులు, సీఈఓ గా ఉన్న డాక్టర్ రె నాట్ ఎన్ సల్లగుండాల లు సంతకాలు చేశారు.



కనకమామిడి జంగయ్య – సందమ్మ లు

## నేడు కనకమామిడి జంగయ్య-సందమ్మ దంపతుల 64వ పెళ్లి రోజు

బుద్వేల్, మే 6(ప్రభాత ఉదయం): ఈ నెల 7వ తేదీన ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్ రీసెర్చ్ (ఐ ఐ ఎం ఆర్) విశ్రాంత ఉద్యోగి, రాజేంద్రనగర్ పుర ప్రముకులు, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ కమిటీ సభ్యులు కనకమామిడి జంగయ్య – సందమ్మ ల 64వ పెళ్లి రోజు. కనకమామిడి జంగయ్య దంపతులకు నలుగురు సంతానం. రాజేంద్రనగర్ బస్తీ ఏర్పాటులో కనకమామిడి జంగయ్య పాత్ర ఎంతగానో ఉంది. మొదటి నుంచి ఆయన సామాజిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

### ఆయురారోగ్యాలతో ఉండాలి :

కనకమామిడి జంగయ్య – సందమ్మ దంపతులు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో చల్లంగా ఉ ండాలని నవ జ్యోతి యూత్ క్లబ్ అధ్యక్షులు వేముల వెంకటేష్, ప్రధాన కార్యదర్శి ఎస్ వెంకటేశ్, కోశాధికారి జి. వేణుగోపాల్ లు భగవంతున్ని ప్రార్థిస్తున్నాం అని తెలిపారు.


ఇందిరాగాంధీ హౌసింగ్ సొసైటీలో రోడ్డుకు అడ్డుగా ఉన్న గోడను కూల్చివేస్తున్న హైడ్రా సిబ్బంది


శ్రీకాంత్

## ఇందిరాగాంధీ హౌసింగ్ కో ఆపరేటివ్ సొసైటీలో రోడ్డుకు అడ్డుగా నిర్మించిన గోడను కూల్చివేసిన హైడ్రా సిబ్బంది

బుద్వేల్, మే 6(ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ సర్కిల్ ఇందిరాగాంధీ కో ఆపరేటివ్ హౌసిం గ్ సోసైటీ కి వెళ్లే దారిలో ఓ వ్యక్తి అడ్డుగా నిర్మించిన పెద్ద గోడను హైడ్రా సిబ్బంది తో పాటు గ్రేటర్ డిజాస్టర్ మేనేజ్మెంట్ సిబ్బంది మంగళవారం కూల్చివేశారు. వివరాలలోకి వెళితే...పద్మశాలిపురం ను అనుకుని ఉన్న ఇందిరాగాంధీ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ కి వెళ్లే దారిలో రెండు సంవత్సరాల క్రితం ఓ వ్యక్తి ఈ స్థలం నాదేనంటు పెద్ద గోడ నిర్మించాడు. దాంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రెండు సంవత్సరాలుగా అధికారుల చుట్టు తిరిగి రోడ్డుకు అడ్డుగా ఉన్న గోడను తొలగించాలని ఫిర్యాదు చేసినా, పట్టించుకోలేదు. హౌసింగ్ సొసైటీ సభ్యులు ఇటీవల హైడ్రా కమిషనర్ రంగనాథ్ ను కలసి ఫిర్యాదు చేశారు. ఆయన స్థల పత్రాలను పరిశీలించి రోడ్డుకు అడ్డుగా నిర్మించిన గోడను కూల్చివేయాలని అధికారులకు అదేశాలు జారీ చేశారు. దీంతో మంగళవారం హైడ్రా, గ్రేటర్ డిజాస్టర్ మేనెజ్మెంట్ సిబ్బంది ఆ గోడను కూల్చివేశారు.

### ముఖ్యమంత్రికి, హైడ్రా కమిషనర్ కు ధన్యవాదాలు: శ్రీకాంత్, స్థానికుడు :

రోడ్డుకు అడ్డుగా నిర్మించిన గోడను కూల్చివేయడం సంతోషకరం. రెండు సంవత్సరాలనుంచి అధికారుల చుట్టు తిరుగుతున్నా ఎవరు పట్టించుకోలేదు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏర్పాటు చేసిన హైడ్రా కమిషనర్ రంగనాథ్ ను కలసి తమ సమస్యను చెప్పుకున్నాం. ఆయన పత్రాలన్నింటిని పరిశీలించి రోడ్డుకు అడ్డుగా ఉన్న ప్రహరీగోడను కూల్చివేయమని అధికారులకు ఆదేశాలిచ్చారు. దీంతో డిజాస్టర్ మేనేజ్మెంట్ సిబ్బంది. హైడ్రా సిబ్బంది వచ్చి గోడను కూల్చివేశారు. తమకు న్యాయం చేసిన ముఖ్యమంత్రి, హైడ్రా కమిషనర్ కు ఇందిరాగాంధీ హౌసిం గ్ కో ఆపరేటివ్ సొసైటీ వాసులు కృతజ్ఞతలు తెలియజేశారు. సానికంగా మిఠాయిలు పం చుకున్నారు.



## కన్హా శాంతి వనంలో బయో చార్కోల్ సెంటర్‌ను ప్రారంభించన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మే 5 (ప్రభాత ఉదయం) సోమవారం నందిగామ మండలం చేగూర్ గ్రామం, కన్హా శాంతి వనంలోని రామచంద్ర మిషన్ సందర్శనకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ విచ్చేసిన సందర్భంగా ఎంపిలు కొండా విశ్వేశ్వర రెడ్డి, డి.కె.అరుణ, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు కోమటి రెడ్డి వెంకట రెడ్డి, దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, స్థానిక శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్, జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి స్వాగతం పలికారు. కన్హా శాంతి వనంలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ బయో చార్కోల్ సెంటర్ ను ప్రారంభించారు. బయో చార్కోల్ పంటకు బలాన్ని చేకూర్చి అధిక దిగుబడిని ఇస్తుందని రామచంద్ర మిషన్ అధ్యక్షులు కమలేష్ పటేల్ (దాజీ ) ఈ సందర్భంగా కేంద్ర మంత్రికి వివరించారు. రైతులకు బయో చార్కోల్ ను తయారు చేసే విధానాన్ని ఇక్కడ శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. అనంతరం నితిన్ గడ్కరీ కన్హా శాంతి వనంలో రామచంద్ర మిషన్ ఆధ్వర్యంలో పెంచుతున్న మొక్కలను పరిశీలించారు.



# ప్రజల వద్దకే అధికారులు

## గ్రామాల్లో భూ భారతి సదస్సులు

గద్వాల జిల్లా ప్రతినిధి, మే 6(ప్రభాత ఉదయం) రైతులు భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకుని తమ భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ తెలిపారు. మంగళవారం ఇటిక్యాల మండలం వావిలాల గ్రామంలో ఏర్పాటు చేసిన భూ భారతి రెవెన్యూ సదస్సుకు కలెక్టర్ పాల్గొని,ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. రైతులతో ముఖాముఖి మాట్లాడి,వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెడుతున్న భూ భారతి(ఆర్వోఆర్) చట్టం అమలులో భాగంగా జిల్లాలో ఇటిక్యాల మండలాన్ని పైలట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక చేసినట్లు తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా 28 జిల్లాలోని 28 మండలాల్లో భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులునిర్వహించబడుతున్నట్లు తెలిపారు.ధరణీ స్తానంలో భూ భారతి భూమి హక్కుల చట్టం తీసుకురావడం జరిగిందని తెలిపారు.గతంలో భూ సమస్యల పరిష్కారం కోసం ప్రజలు అధికారుల వద్దకు వెళ్లాల్సి వచ్చేదని,ఇక ఇప్పుడు అధికారులు ప్రజల వద్దకు వచ్చి,వారి అర్జీలను ప్రత్యక్షంగా స్వీకరిస్తున్నారని తెలిపారు.భూభారతి చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి,అర్హులను గుర్తించి ఈ నెలాఖరులోపు వారికి సంబంధించిన ఉత్తర్వులు జారీ చేస్తామని తెలిపారు.మొదటి రోజు భూ సమస్యలపై గోపాల్ దీన్నే గ్రామంలో 21 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు.భూ సమస్యలు ఉన్న వారు నిర్ణీత ప్రొఫార్మా లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రైతులు తమ భూ సమస్యలను పరిష్కరించుకునేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల్లో దరఖాస్తులు పూర్తిగా ఉచితంగా స్వీకరించబడుతున్నాయని,మీ సేవా కేంద్రాల్లో ఫీజు ఉంటుందని, ఈ సదస్సుల్లో మాత్రం రైతులు ఎటువంటి ఫీజు లేకుండా తమ హక్కుల కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. రెవెన్యూ సదస్సుల్లో భూ రికార్డులలో పేరు తప్పులు,విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు,భూ స్వభావం తప్పులు,నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, పెండింగ్ సాదా బైనామా,సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్కులు లేకపోవడం వంటి వాటిని పరిష్కరిస్తున్నామన్నారు.భూభారతి రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ,ఇటిక్యాల తహసీల్దార్ వీర భద్రప్ప,ఎర్రవల్లి తహసీల్దార్ నరేష్,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు క్లీనిక్‌లను తనిఖీ చేసిన అధికారులు



గద్వాల జిల్లా ప్రతినిధి, మే 6(ప్రభాత ఉదయం)జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వైద్యాధికారి డాక్టర్. ఎస్కే సిద్ధప్ప ఆదేశాల మేరకు , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వైద్య సిబ్బంది మంగళవారం గద్వాలలోని పలు ప్రైవేటు క్లీనిక్ లను అకస్మికంగా తనిఖీ చేశారు. ప్రైవేటు క్లీనిక్ణ యాజమాన్యం మెడికల్ వేస్టేజ్ నీ బహిరంగంగా పారవేస్తున్నారని సోషల్ మీడియా ద్వారా పిర్యాదు చేయడంతో గద్వాలలో లోని కృష్ణవేణి చౌక్ లో కొన్ని ప్రవేట్ హెల్త్ కేర్, ప్రవేట్ హాస్పిటల్స్ మరియు డయాగ్నస్టిక్ సెంటర్లను ఆకస్మికంగా తనిఖీ చేసి, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లను, ఫైర్ సేఫ్టీ, బయో మెడికల్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్స్ ఉన్నాయా లేదా ఎంక్వయిరీ చేశారు. జిల్లాలో ఉన్న ప్రతి ప్రవేట్ హెల్త్ కేర్ ఫెసిలిటీ ( ప్రైవేట్ హాస్పిటల్స్, నర్సింగ్ హోమ్స్, స్కానింగ్ సెంటర్స్, డయాగ్నస్టిక్ సెంటర్స్, డెంటల్ క్లినిక్స్, ఫిజియోథెరపీ సెంటర్స్, క్లినిక్స్, పాలి క్లినిక్, ల్యాబ్స్ ) డైరెక్టర్స్ , తెలంగాణ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ -2010,రూల్స్ -2011 ప్రకారం తప్పనిసరిగా ప్రతి ప్రైవేట్ హెల్త్ కేర్ ఫెసిలిటీ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని,అదేవిధంగా, బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్-2016 ప్రకారము ప్రతి ప్రైవేట్ హెల్త్ కేర్ ఫెసిలిటీ బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ (%దీవీఔ%) తప్పనిసరిగా కలిగి ఉండాలని, ప్రవేట్ హెల్త్ కేర్ ఫెసిలిటీ నుండి జనరేట్ అయ్యే బయో మెడికల్ వేస్ట్ ఎక్కడ పడితే అక్కడ బహిరంగంగా పార వేయకూడదని, ఒకవేళ ఏదైనా ప్రైవేట్ హెల్త్ కేర్ ఫెసిలిటీ, బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్ ను అతిక్రమించినచో బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్-2016 ప్రకారం , చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో, మాత శిశు సంరక్షణ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ప్రసూన రాణి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వైద్య సిబ్బంది కె.మధుసూదన్ రెడ్డి,( ఇన్చార్జి డిప్యూటీ.డెమో), నరసయ్య, హెల్త్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

## బీచ్‌పల్లి ఆంజనేయ స్వామిని దర్శించుకున్న మాజీ మార్కెట్ చైర్మన్ మూలమల్ల రాజేశ్వరి భీమ్ రెడ్డి

కొత్తకోట, మే6 (ప్రభాత ఉదయం) నడిగడ్డ ప్రజల ఆరాధ్య దైవం బీచుపల్లి ఆంజనేయస్వామి ని వనపర్తి రోడ్ మాజీ మార్కెట్ చైర్మన్ మూలమల్ల రాజేశ్వరి భీమ్ రెడ్డి దర్శించుకున్నారు. డిచ్పల్లి స్వామిని దర్శించుకున్న వారిలో నాయకులు మూలమల్ల సరస్వతి యుగంధర్ రెడ్డి, హర్షిత బాలకృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.



బీచుపల్లి ఆలయం ముఖ ద్వారం వద్ద మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మూలమల్ల రాజేశ్వరి



# పునీత్‌ను అభినందించిన కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్

కూకట్‌పల్లి,మే 6 (ప్రభాత ఉదయం) జవహర్ బాల్ మంచ్ రాష్ట్ర కోఆర్డినేటర్ జిట్టా సునీల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఇటీవల జేబీఎం చిల్డ్రన్స్ క్యాంప్-2025" తెలంగాణ రాష్ట్ర స్థాయిలో జరిగిన పిల్లల ఎన్నికలలో వైస్ ప్రెసిడెంట్ గా కూకట్ పల్లి నియోజకవర్గం నుంచి గెలుపొందిన పునీత్ ను కాంగ్రెస్ పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ బండి రమేష్ అభినందించారు. ఈ సందర్భంగా జవహర్ బాల్ మంచ్ ఆధ్వర్యంలో పిల్లలకు రాజ్యాంగం లక్ష్యాలు, ఆశయాలు- స్ఫూర్తి మీద అవగాహన కల్పిస్తూ అలాగే ఎప్పటికప్పుడు 'తిత్లి యూనిట్లను' ఏర్పాటు చేస్తూ పిల్లల లక్ష్యాలను సరదాగా, ఆహ్లాదకరంగా చేరుకోవడంలో సహాయపడుతూ ఉంటుందని, అలాగే ఈ కార్యక్రమంలో తితిలి యూనిట్ పిల్లలు రమేష్ ను కలిశారు. ఈ కార్యక్రమంలో సునీల్ కుమార్ యాదవ్ పిల్లలను బాగా ప్రోత్సహిస్తూ, వారికి మార్గ నిర్దేశం చేస్తూ, మంచి అలవాట్లను అలవాటు చేసుకుని భవిష్యత్తులో పిల్లలు తమ లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షిస్తూ ఆయన ముందుకు సాగుతున్నారు.

# కల్లాలకే పరిమితమైన తెలంగాణ వడ్లు

## మిల్లులకు తరలిస్తున్న కర్ణాటక వడ్లు
## దొడ్డి దారిన వరి ధాన్యం తరలింపు
## అక్కడి వడ్లను ఇక్కడ విక్రయిస్తున్న వైనం

గద్వాల ప్రతినిధి, మే 6(ప్రభాత ఉదయం)వడ్ల కొనుగోలు సెంటర్ నిర్వాహకులు గన్ని బ్యాగు కొరత ఉందని తెలంగాణ రైతాంగం పండించిన వరి ధాన్యం కల్లాలు (కొనుగోలు సెంటర్ లకు) కే పరిమితం చేస్తున్నారు. కర్ణాటక కర్ణాటకలో వరి ధాన్యాన్నికి మద్దతు ధర లేకపోవడంతో అక్కడి ధాన్యాన్ని కొనుగోలు సెంటర్ లకు తెప్పించి సివిల్ సప్లయ్ అధికారులు కేటాయించిన రైస్ మిల్లులకు తరలిస్తున్నారు. తెలంగాణ రైతాంగం పండించిన వడ్లు కొనుగోలు చేయకపోవడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

### కర్ణాటక వడ్లకు భలే డిమాండ్

కర్ణాటకలోని వరి ధాన్యం క్వింటాళ్లకు రూ.1,600-1,900 మద్దతు ధర ఉంది. తెలంగాణలో తెలంగాణలో క్వింటాళ్లకు రూ.2,320 మద్దతు ధరతో పాటు రూ. 500 భోనస్ తెలంగాణ ప్రకటించింది. ఇదే అదును చూసుకొని ఐకేపి సెంటర్ నిర్వాహకులు, అక్రమార్కులు, మిల్లర్లు దొడ్డిదారిన వరి ధాన్యాన్ని ఐకేపీ సెంటర్ లకు తరలించి విక్రయాలకు పాల్పడుతున్నారు. ఇక్కడి రైతులతో ఐకేపీ సెంటర్ నిర్వాహకులు ముందస్తు ఒప్పందం కుదుర్చుకొని రైతుల పట్టాపాసు పుస్తకాలపై కర్ణాటక వడ్లను కొనుగోలు చేస్తున్నారు. రైతు ఖాతాలో డబ్బులు జమ అయిన తర్వాత ఎవరి వాటా వాళ్లు పంచుకుంటున్నారు. గత వాన కాలం సీజన్ లో కర్ణాటక వడ్లను ప్రభుత్వం సూచించిన మిల్లులకు తరలించిన మధ్య వర్తులు ఐకేపీ సెంటర్ నిర్వాహకులకు మధ్యవర్తులకు లెక్కలో తేడాలు రావడంతో కేటిదొడ్డిలో పెద్దలు పంచాయతీ చేసి సర్ది చెప్పినట్లు మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇలా ఒకో సెంటర్ లో మధ్య వర్తులు లక్షలు ఆర్జిస్తున్నారు.

### ఆందోళన చెందుతున్న రైతాంగం

ఇప్పటికే ఐకేపీ సెంటర్ ల్లో గోనె సంచుల కొరతు, తేమ లేదని, అనేక కారణాలతో తెలంగాణ రైతాంగం పండించిన వరి ధాన్యం కొనుగోలు సెంటర్ లలో నిల్వ ఉండటంతో రైతాంగం ఆందోళనకు గురవుతున్నారు. మరో వైపు గాలి దుమారం, వర్షాలతో పండించిన ధాన్యం నేలపాలవుతుందేమో అని ఆందోళన చెందుతున్న రైతాంగానికి కర్ణాటక నుంచి వస్తున్న వడ్లను కొనుగోలు చేస్తుండటంతో తీవ్ర అవేధనకు గురవుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ రైతాంగం పండించిన వరి ధాన్యాన్ని విక్రయించేందుకు ప్రభుత్వం వడ్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి క్వింటాళ్లకు రూ.2,320 మరియు రూ.500 భోనస్ ప్రకటించింది.

### పర్యవేక్షణ కరువు..

వాస్తవంగా కర్ణాటక రాష్ట్రం నుంచి తెలంగాణలోని గద్వాల జిల్లాకు వస్తున్న వడ్లను అరికట్టేందుకు గట్టు, కేటిదొడ్డి మండలాలో నందిన్నె, బలిగెర చెక్ పోస్టులో వ్యవసాయ అధికారులు చెక్ పోర్టులు ఏర్పాటు చేసి తనిఖీలు చేపట్టాలి కాని ఇప్పటి వరకు ఈ రెండు చెక్ పోస్టుల వద్ద అధికారుల నిఘా కరువైంది. దీనికి తోడు అక్రమార్కులు చింతలకుంట, ఇర్కిచేడు, వడ్లందొడ్డి, నందిన్నె, పాగుంట, చమాన్ ఖాన్ దొడ్డి, తదితర గ్రామాల మీదుగా గద్వాల జిల్లాలోకి ప్రవేశించి చింతల కుంట, మాచర్ల, వెంకటాపురం, ఈర్లబండ, కొనుగోలు కేంద్రాలకు వడ్లను తరలిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. సరిహద్దులో వడ్ల కొనుగోలు సెంటర్ ల అధికారుల నిఘా తక్కువగా ఉ ండటంతో సెంటర్ల నిర్వాహకులతో ముందస్తుగా ఒప్పందాలు కుదుర్చుకోవడంతో కర్ణాటక వడ్లను నేరుగా సెంటర్లకు తెప్పిస్తున్నారని ఇక్కడి రైతులు ఆరోపిస్తున్నారు. ఇదీ ఇలా ఉ ండగా రెండు వారలైన కేటిదొడ్డి, గట్టు మండలాల పరిధిలోని రైతులు పండించిన వరి ధాన్యాన్ని వరి పొల్లాలు, కల్లాల వద్ద నిల్వ ఉన్నాయని, కూలీలు, గోనె సంచుల కొరత ఉందని సెంటర్ నిర్వాహకులు కొనుగోలు చేయడం లేదని రైతులు



ఆరోపిస్తున్నారు. తెలంగాణ ప్రాంతంలో రైతులు పండించిన వరి ధాన్యాన్ని ముందుగా కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలంటే సంబంధిత ఎఈఓల ద్వారా రసీదులు తప్పక తీసుకొని తహ శీల్దార్ వద్ద సంతకాలు చేసుకున్న తర్వాత ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొన్నాలి. కానీ అలాంటి నియమ నిబంధనలు తుంగలో తొక్కి అడ్డగోలుగా కర్ణాట కలో కొనుగోలు చేసిన వరి ధాన్యం అక్కడి వ్యాపారులు ఈ ప్రాంతంలో ఉన్న కొందరిని ఆసరా చేసుకొని అడ్డగోలుగా విక్రయాలు చేస్తునట్లు పుకార్లు వెల్లువెత్తు తున్నాయి. ప్రభుత్వం కేటాయించిన రైస్ మిల్లుల యాజమాన్యం కొనుగోలు సెంటర్ నిర్వాహకుల నుంచి అడ్వాన్స్ గా టోకేన్లు పేరిట అనుమతులు పొంది విక్రయాలు చేస్తున్నట్లు జోరుగా చర్చ జరుగుతుంది. దీనికి సంబంధించి అధికారులు సమాధానం చెప్పలేక దాట వేస్తున్నారు. సరిహద్దులో భారీగా అక్రమాలు జరుగుతున్న జిల్లా యంత్రాంగం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని గద్వాల జిల్లా రైతులు ఆరోపిస్తున్నారు.



## పూర్వ విద్యార్థులు సమాజ అభివృద్ధిలో
# భాగస్వామ్యం కావాలి

గద్వాల జిల్లా ప్రతినిధి, మే 6(ప్రభాత ఉదయం) పూర్వ విద్యార్థులు ద్వారా సమాజ అభివృద్ధి లో భాగస్వామ్యం కావాలని రిటైర్డ్ ప్రిన్సిపల్ కిష్టయ్య కోరారు జిల్లా కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2007-2009 %ఎజుజ% విభాగపు పూర్వ విద్యార్థులు నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాల ద్వారా సంఘటితమై ఆపత్కాలంలో సమాజానికి సేవ చేయడమే కాకుండా తాము చదువుకున్న ప్రభుత్వ కళాశాలల అభివృద్ధికి తోడ్పడుతూ మిత్రులను ఆపద సమయంలో ఆదుకోవడానికి కూడా ఉపయోగపడే విధంగా ఉండాలన్నారు ఈ సందర్భంగా ప్రభుత్వ బాలికల బాలుర జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ జి కృష్ణ జి.వీరన్న గారు మాట్లాడుతూ... 16 సంవత్సరాల విరామం తర్వాత మా శిష్యులను కలుసుకున్నందుకు సంతోషంగా ఉందని అన్నారు సమాజంలో విస్తరిస్తున్న చెడు సంస్కృతికి భావితరాలను దూరంగా ఉంచాలని కోరారు వ్యక్తిగత క్రమశిక్షణ పాటిస్తూ నీతి నిజాయితీతో జీవనాన్ని కొనసాగిస్తూ సమాజానికి మిత్రులకు తోచినంత సహాయం చేయాలని కోరారు యిటువంటి ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాల ద్వారా సోదర భావం విస్తరించాలని స్నేహానికి కులాలు మతాలు ప్రాంతాలు లేవని అన్నారు ప్రభుత్వ కళాశాలల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు అనంతరం అధ్యాపకులను విద్యార్థులు సన్మానించగా రిటైర్డ్ ప్రిన్సిపాల్ కిష్టయ్య పాటలు పాడి విద్యార్థులను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో నాటి అధ్యాపకులు శ్రీదేవి ఇందిరా %ఖూణ% రాజు కృష్ణారెడ్డి మస్తాన్ శ్రీనివాసులు సునీల్ లతో పాటు ఉప్పేర్ నరసింహ, మధు రాజు ,నరేష్ రాఘవేంద్ర రెడ్డి ,దస్తగిరి, సత్యమ్మ ,విజయలక్ష్మి , విద్యార్థులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణ, కష్టపడే తత్వంతోనే ఉన్నత శిఖరాలు చేరుకుంటాం: కలెక్టర్ సంతోష్

## పదో తరగతి ఫలితాల్లో ప్రతిభ చాటున విద్యార్థులను అభినందించిన కలెక్టర్ సంతోష్



గద్వాల జిల్లా ప్రతినిధి, మే 6 (ప్రభాత ఉదయం) పదవ తరగతి పరీక్ష%-%2025లో ఉత్తమ ప్రతిభను కనబర్చిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అభినందించారు. మంగళవారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్ నందు ప్రభుత్వ, రెసిడెన్షియల్ పాఠశాలల నుండి పదవ తరగతి పరీక్షల్లో 550 మార్కులపైగా సాధించిన 34 మంది ప్రతిభావంతులైన విద్యార్థులను కలెక్టర్ అభినందించారు. ప్రతి విద్యార్థి వారి భవిష్యత్ ప్రణాళికల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ...జోగులాంబ గద్వాల జిల్లా పదవ తరగతి ఫలితాలలో రాష్ట్రంలో 32వ స్థానం నుండి 26వ స్థానానికి పురోగతి సాధించి,10.36% పెరుగుదలతో ఉత్తమ ఫలితాన్ని సాధించినట్లు తెలిపారు. విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలంటే క్రమశిక్షణ,కష్టపడే తత్వం, తమపై పూర్తి నమ్మకం కలిగి ఉండాలని అన్నారు. మంచి ఫలితాలు సాధించేందుకు నిరంతరం కృషి చేయాలని, ఇంటర్‌మెడియట్ దశ విద్యార్థుల భవిష్యత్తుకు దిశను నిర్ణయించే కీలక దశగా ఉండటంతో,ఈ సమయంలో ప్రతి విషయాన్ని లోతుగా అర్థం చేసుకుంటూ, సమయాన్ని ప్రతిదినం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. హార్డ్ వర్క్ మాత్రమే కాదు, స్మార్ట్ వర్క్ కూడా ఈ రోజుల్లో చాలా అవసరమని సూచించారు. టెక్నాలజీని మంచి ప్రయోజనాల కోసం ఉపయోగించడం చాలా ముఖ్యమైందని అన్నారు.మంచి స్నేహితులతో ఉండాలని,చెడు అలవాట్లను దూరం ఉంచాలని సూచించారు. విద్యతో పాటు శారీరక ఆరోగ్యం కూడా ముఖ్యమని, ప్రతి రోజూ విద్యార్థులందరూ వ్యాయామం చేయాలని సూచించారు.ప్రపంచం వేగంగా అభివృద్ధి చెందుతున్నందున, విజయం సాధించడానికి ప్రతి రోజూ నిరంతరం అభివృద్ధి,అప్డేట్ అవ్వాలన్నారు.భవిష్యత్తులో ఇంకా మెరుగైన ఫలితాల కోసం మరింత కృషి చేసి విద్యా రంగాన్ని మరింత అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. ప్రభుత్వం విద్యార్థులకు అన్ని సౌకర్యాలు అందిస్తోందని, ఉత్తమ రిజిడెన్షియల్ సౌకర్యాలు, ఉచిత విద్య,ఆహారం అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించేందుకు ప్రభుత్వం మెస్స్ ఛార్జీలను 40% పెంచినట్లు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని,భవిష్యత్తులో ప్రతి విద్యార్థి తమ లక్ష్యాలను సాధించి, సమాజానికి సహాయం చేస్తూ,దేశ అభివృద్ధిలో భాగస్వామి కావాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. జిల్లాలో పదవ తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు విశేష కృషి చేసిన, ఉపాధ్యాయులకు, విద్యార్థులందరికీ అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డి.ఈ.ఓ అబ్దుల్ గని, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# చిరునవ్వే ఆరోగ్యం

చిరునవ్వే నాకున్నది
చిరునవ్వే నాపెన్నిధి
చిరునవ్వే నాసన్నిధి
చిరునవ్వే నాసౌభాగ్యం
చిరునవ్వే నాసంపద
చిరునవ్వే నాసంతోషం
చిరునవ్వే నాసంతృప్తి
చిరునవ్వే నాఆనందం
చిరునవ్వే నాకు అంధ
చిరునవ్వే నా అడ్డ
చిరునవ్వును పెంచుదాం
చిరునవ్వును పంచుదాం
నవ్వుతూ జీవిద్దాం
నవ్వును పూయిద్దాం
నవ్వుతో కుంగుబాటు
కుదేలై హుషారు ఉల్లాసం
ఉరకలెత్తి ఉశారే ఊపిరై
కంగరపాటు పరారయ్యేను

చిరునవ్వుతో సంతోష
హార్మోన్ విడుదలై
ఇమ్యూనిటి పెరిగి
ఒత్తిడి తగ్గును
రక్తపోటు తగ్గి
హాయిగా నిద్ర వస్తుంది

చిరు నవ్వు నవ్వుదాం
నవ్విద్దాం
నవ్వులే పువ్వులై
నలుగురితో నవ్వితే
నవ్వుల లోకం
అవతరించేను
ఆందోళనలు అంతమై
ఆనందం వెల్లివిరిసేను
ఆరోగ్యం వశమయ్యేను
చిరునవ్వుతో ఎక్కువ
కాలం జీవించవచ్చు

నేదునూరి కనకయ్య
మాజీ కరస్పాండెంట్
జస్టిస్ కుమారయ్య లా కాలేజీ
అధ్యక్షులు తెలంగాణ
ఎకనామిక్ ఫోరం
కరీంనగర్



# ఘనంగా కొలన్ హనుమంత రెడ్డి జన్మదిన వేడుకలు

## శుభాకాంక్షలు తెలిపిన ఎన్ఎస్యుఐ నాయకులు గొల్ల జాన్

కూకట్‌పల్లి,మే 6 (ప్రభాత ఉదయం) కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎంపీపీ, ప్రజానాయకుడు, పేద ప్రజల మాస్ లీడర్, కోలన్ హనుమంత్ రెడ్డి జన్మదిన వేడ్నుకలు అంగరంగ వైభవంగ్గా జరిగాయి. ఎన్ఎస్ యుఐ రాష్ట్ర నాయకులు గొల్ల జాన్ ఆయను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి, శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గొల్ల జాన్ మాట్లాడుతూ మనసున్న మహరాజు బడుగు, బలహీన వర్గాల ఆశా జ్యోతి, మచ్చలేని చంద్రుడు, యెల్లప్పుడూ ప్రజలకి అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలే ధ్యేయంగా పనిచేస్తున్న కాంగ్రెస్ సైనికులు, మ్రుదుస్వభావి, ఆప్యాయంగా ఆదరించే మంచి మనీషి, భగవంతుడు మీకు మంచి ఆయురారోగ్యాలతో పాటు మీ అద్భుతమైన, స్ఫూర్తివంతమైన నాయకత్వాన్ని దీవించాలని ప్రార్థిస్తూ ఆ పరమేశ్వరుడు మీకు సకల సౌభాఘ్యాలను, ఆయురారోగ్యాలను ఇవ్వాలని మనసారా కోరుకుంటున్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608